www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
**తెలంగాణ దిక్సూచి**
శనివారం | 24 | జనవరి | 2026 | పేజీలు: 08



రూ.200 కోట్లతో బాసర ప్రగతికి

# మాస్టర్ ప్లాన్

**బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్**

**అమ్మవారికి పట్టువస్త్రాల సమర్పణ**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని శుక్రవారం వసంత పంచమిని పురస్కరించుకొని, రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శాస్త్రోక్తరంగా అమ్మవారికి ప్రభుత్వం తరపున ..మిగతా 2లో



ముమ్మాటికి భగవత్

# సంకల్పమే

**వసంత పంచమికి లక్ష్మీనరసింహుడి సన్నిధికి**

**దేశ ప్రగతికి పరిశోధనలు అవశ్యం**

**వ్యవసాయ కళాశాల రైతులకు వెన్నుదన్ను**

**ఉత్తమ్ చొరవతోనే మట్టపల్లికి రాక**

**ఉత్తమ్‌కు అత్యంత ప్రజాదరణ**

**గవర్నర్ జిష్ణుదేవ్**

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి :** సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నూతననీగా నెలకొల్పనున్న వ్యవసాయ కళాశాల ఈ ప్రాంత రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అభిప్రాయ పడ్డారు. వ్యవసాయ అభివృద్ధికి ఈ వ్యవసాయ కళాశాల ఎంతగానో ఉతమిస్తోందని కితాబిచ్చారు. జిల్లాలోని హుజుర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉన్న మగ్దుంనగర్‌లో ..మిగతా 2లో





భక్తులకు

# ఇబ్బందులు తలెత్తొద్దు

**గంగాపూర్ జాతరకు పక్కా ఏర్పాట్లు**

**రెండో తిరుపతిగా గంగాపూర్ జాతర**

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** మరో తిరుపతిగా ప్రసిద్ధి చెందిన జిల్లాలోని రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామంలో మాఘ పౌర్ణమిని పురస్కరించుకొని జరగనున్న బాలాజీ వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శుక్రవారం గంగాపూర్ గ్రామాన్ని సందర్శించి జాతర మహోత్సవాల ఏర్పాట్లపై దేవాదాయ శాఖ ..మిగతా 2లో

ఉచిత దృష్టి పరీక్షలను

# సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాలో వైద్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న మిషన్ మధుమేహ దృష్టి కార్యక్రమంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని మధుమేహం వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాలిటీలోని 14వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహిస్తున్న ..మిగతా 2లో



# ఒత్తిడులకు లోనవ్వం

**ఓటరు ప్రతిజ్ఞ**

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ..మిగతా 2లో

## రూ.200 కోట్లతో బాసర ప్రగతికి మాస్టర్ ప్లాన్



**మొదటి పేజీ తరువాయి...**

పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు ఆమెకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, ఎంతో ప్రఖ్యాతి చెందిన బాసర ఆలయానికి దర్శనానికి రావడం సంతోషకరమైన విషయమని అన్నారు. ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. వసంత పంచమి పర్వదినానికి సంబంధించి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించామని పేర్కొన్నారు. రానున్న గోదావరి పుష్కరాల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేస్తామని వివరించారు. 200 కోట్ల రూపాయల నిధులతో, బాసర అభివృద్ధికై మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు వివరించారు. బాసర దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, ముథోల్ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పవార్ రామారావు పటేల్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో అంజనా దేవి, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## భక్తులకు ఇబ్బందులు తలెత్తొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచ్, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, పారిశుద్ధ్య, వాహనాల పార్కింగ్, దుకాణ సముదాయాలు, బారీ కేడ్ల ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జాతరలో ప్రముఖుల సందర్శన, అత్యవసర సేవలు నిమిత్తం అంబులెన్స్, ఇతర ఏర్పాట్లను పూర్తి స్థాయిలో చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్రను దేవాదాయ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఏర్పాట్లలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా అన్ని ఏర్పాట్లు భక్తుల సౌకర్యార్థం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడులకు లోనవ్వం



**మొదటి పేజీ తరువాయి...**

కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ లు పాల్గొని జిల్లా అధికారులు, కలెక్టరేట్ వివిధ విభాగాల సిబ్బందితో "భారతదేశ పౌరులమైన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుతూ, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల పవిత్రతను నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా ప్రతి ఎన్నికలో నిర్భయంగా ఓటు హక్కును వినియోగిస్తామని ఇందుమూలంగా ప్రతిజ్ఞ చేస్తున్నాము" అని ఓటర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మాటికి భగవత్ సంకల్పమే

**మొదటి పేజీ తరువాయి...**

రూ.123 కోట్ల నిధులతో ఏర్పాటు చేయనున్న వ్యవసాయ కళాశాలకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శుక్రవారం మట్టపల్లి లక్ష్మి నరసింహ స్వామి సన్నిధిలో శంకుస్థాపన చేశారు. ఈ వ్యవసాయ కళాశాలతో పాటు కోదాడ నియోజకవర్గ కేంద్రంలో నెలకొల్పనున్న జవహర్ నవోదయ విద్యాలయం, మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో వసతి గృహం, వంటశాలకు సైతం శంకుస్థాపనలు చేశారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్, శాసన మండలి సభ్యులు శంకర్ నాయక్, శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతీ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్, ఎస్పి నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగిస్తూ పరిశోధనలకు, విజ్ఞానానికి వ్యవసాయంతో అవినభవా సంబంధం ఉందని, అటువంటి కళాశాల వ్యవసాయాధారిత ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం అభినంద






నీయమని కొనియాడారు. వ్యవసాయాధారిత దేశంలో వ్యవసాయ కళాశాలల ఆవశ్యకత ఎంతైనా ఉందని దానిని గుర్తించి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయడం ప్రశంశనీయమన్నారు. అన్నదాతకు అండగా నిలబడే వ్యవసాయ కళాశాల శంకుస్థాపన వసంత పంచమి రోజున జరుపుకోవడం శుభశుచకమని ఆయన తెలిపారు. అటువంటి కళాశాల శంకుస్థాపనకు ఆహ్వానించడంతో పాటు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతుల ఆహ్వానంతోనే స్వయంభూ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవడం మహా భాగ్యంగాభావిస్తున్నట్లు గవర్నర్ తన అనుభూతిని వ్యక్త పరిచారు. అత్యంత ప్రాశస్త్యం కలిగిన మట్టపల్లి లక్ష్మినరసింహా స్వామిని దర్శించుకోవడం ముమ్మాటికి భగవత్ సంకల్పమేనని, అందుకు అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులకు ఆయన వేదిక మీద నుండే కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మి నరసింహ స్వామి దర్శనంతో పాటు పవిత్ర కృష్ణానదిని చూడడం కుడా గొప్ప అనుభూతిని మిగిల్చిందని ఆయన చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురించి ప్రస్తావిస్తూ తాను రాజకీయాలలో ఉన్నానని అయితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తరహాలో ఇంతటి ప్రజాభిమానాన్ని చురగొన్న నేత ఉండడం అరుదుగా ఉంటారని ఆయన చెప్పారు. ఆరుసార్లు శాసన సభ్యుడిగా ఒక మారు లోకసభ సభ్యుడిగా గెలవడం అంటే అనన్య సామాన్యమైన విషయంగా ఆయన అభివర్ణించారు. ఒక్క మాటలో చెప్పాలంటే సైన్యంలో చేరి పైలెట్ గా రాణించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాజకీయాలలో చేరి అభివృద్ధి కోసం ఫైటర్ గా మారాడని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ వ్యాఖ్యానించారు.

# ఉచిత దృష్టి పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

రేటినోపతి ఉచిత వైద్య పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న తీరుతెన్నులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వైద్య శాఖ ద్వారా మిషన్ మధుమేహం 100 రోజుల కార్యక్రమం ద్వారా 30 సంవత్సరాల వయస్సు పైబడిన 3 లక్షల ఆరు వేల మందికి ఉచిత మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించి 19643 మంది వనపర్తి జిల్లాలో మధుమేహం వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.

మధుమేహం వ్యాధిగ్రస్తులకు రేటినోపతి వ్యాధి సోకే ప్రమాదం ఉంటుందని, ఈ వ్యాధి దీర్ఘకాలంలో కంటి చూపు కోల్పోయే ప్రమాదం ఉంటుందన్నారు. ఈ వ్యాధిని గుర్తించాలంటే పెద్ద పెద్ద కంటి





ఆసుపత్రుల్లో మాత్రమే గుర్తించేందుకు అవసరమైన మిషన్లు ఉంటాయని కానీ ఫండస్కోపి ఎ.ఐ సాంకేతికతతో కొత్తగా వచ్చిన మిషన్ ద్వారా గ్రామాల్లో సైతం రేటినోపతి వ్యాధిని గుర్తించవచ్చన్నారు. ఎంత ముందుగా వ్యాధిని గుర్తిస్తే అంత సులువుగా వ్యాధి బారినుండి బయటపడొచ్చన్నారు. అందుకే వనపర్తి జిల్లాలో ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులకు గ్రామాలు, మున్సిపాలిటీల్లో 100 రోజుల దృష్టి కార్యక్రమం ద్వారా ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 6007 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 385 మందికి రేటినోపతి, 9 మందికి గ్లకోమా వ్యాధి లక్షణాలు ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఇందులో 341 మందికి ప్రభుత్వ ఆసుపత్రిలో ఫాలో అప్ వైద్య చికిత్సలు అందిస్తుండగా 39 మందిని పెద్ద కంటి ఆసుపత్రులకు సిఫారసు చేసి వైద్యం చేయిస్తున్నట్లు తెలిపారు. జిల్లా వైద్య శాఖ ద్వారా మధుమేహం దృష్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. జిల్లాలోని మధుమేహం వ్యాధిగ్రస్తులు దృష్టి వైద్య పరీక్షల బృందం తమ గ్రామానికి, వార్డుకు వచ్చినప్పుడు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకొని మిషన్ మధుమేహం దృష్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా సూచించారు. అంతకుముందు కలెక్టర్ కొత్తకోటలో కొత్తగా ప్రారంభించిన బస్తీ దవాఖానను, వికలాంగుల పునరావాస కేంద్రాన్ని సందర్శించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా సాయినాథ్ రెడ్డి, కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామచంద్రరావు, డా. పరిమళ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమంలో తగ్గేదే లేదు..

**ఆర్థిక భారమున్నా పేదోడికి అండగా నిలుస్తాం**

**నర్సంపేటలో 305 మందికి రూ.3.05 కోట్ల కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ**

**దళారులను నమ్మి మోసపోవద్దు..**

**లబ్ధిదారులకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సూచన**



**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:** రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. పేద ప్రజల సంక్షేమం విషయంలో ప్రభుత్వం వెనకడుగు వేయదు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందడమే మా ధ్యేయం

అని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం నర్సంపేట



పట్టణంలోని సిటిజెన్ క్లబ్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నర్సంపేట, నెక్కొండ, చెన్నారావుపేట, నల్లబెల్లి, దుగ్గొండి, ఖానాపురం మండలాలకు చెందిన 305 మంది లబ్ధిదారులకు రూ. 3 కోట్ల 5 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వ హయాంలో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. పెళ్లి చేసిన ప్రతి పేద ఇంటికి ఆర్థిక సాయం అందాలన్నది ప్రభుత్వ నిర్ణయమని, ఇందులో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కళ్యాణ లక్ష్మి పథకం కోసం దళారులను నమ్మి ఎవరూ మోసపోవద్దు. ప్రభుత్వం నేరుగా మీ చేతికే సాయం అందిస్తుంది. లబ్ధిదారులు ఎవరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదు అని హితవు పలికారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన మొదటి ప్రాధాన్యత అని ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ హరిబాబు, టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, సర్పంచ్‌లు పెండ్యాల హరిప్రసాద్, రాంపెల్లి నిరోషా-శ్రవణ్ గౌడ్, వినోద్ లోక్ నాయక్, అధికారులు ఆర్డీఓ ఉమారాణి, తహసీల్దార్ రాజ్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడ్‌లు తక్షణమే రద్దు చేయాలి

**ఈనెల 27న ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నాలు మెమోరాండాలి**

**29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు భారీ నిరసన మెమోరాండం**

**కార్మిక రైతు కూలీల హక్కులను హరించే లేబర్ కోడ్‌లు**

**కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం విధానాలు**

**పని గంటలు పెరిగి జీతాలు తగ్గే ప్రమాదం**

**కాంట్రాక్టు విధానం పెరిగి శాశ్వత ఉద్యోగాలకు పెను ముప్పు**

**రైతు కూలీలకు కనీస వేతనం సామాజిక భద్రత నిర్వీర్యం**

**అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్**



**నాగారం అక్షిత న్యూస్ :** నాలుగు లేబర్ కోడ్ లు తక్షణమే రద్దు చేయాలని ఈనెల 27న మండల ఎంపీడీవో కార్యాలయాల ముందు, 29న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు కార్మిక కర్షకులంతా సంఘటితమై మెమోరండాలు ఇవ్వాలని, ధర్నాలు చేయాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బొడ్డు శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక, రైతు కూలీల హక్కులను హరించే విధంగా ఉన్నాయని, వాటిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లు దేశంలోని కోట్లాది కార్మికులు, రైతు కూలీల జీవన భద్రతకు తీవ్ర ముప్పుగా మారాయని విమర్శించారు. కార్మికుల హక్కుల కోసం ఎన్నో దశాబ్దాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను పక్కనపెట్టి, వాటి స్థానంలో ఈ నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా తెలిపారు. నాలుగు లేబర్ కోడ్ ల అమలుతో పనిగంటలు పెరిగి, జీతాలు తగ్గే ప్రమాదం ఉందని, కాంట్రాక్ట్ విధానం మరింత విస్తరించి శాశ్వత ఉద్యోగాలు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. రైతు కూలీలకు కనీస వేతనం, పని భద్రత, సామాజిక భద్రత వంటి హక్కులు నిర్వీరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే వ్యవసాయ కూలీలు, నిర్మాణరంగ కార్మికులు, ఉపాధి హామీ పనుల్లో పనిచేసే కూలీలపై ఈ లేబర్ కోడ్ లు తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. ఇప్పటికే పెరిగిన నిత్యవసర ధరలు, నిరుద్యోగం, ఆదాయ లోటుతో అల్లాడుతున్న కార్మిక వర్గంపై కేంద్ర ప్రభుత్వం మరిన్ని భారాలు మోపుతోందని కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు, రైతు కూలీలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమాలను ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం లేబర్ కోడ్ రద్దు కోసం మాత్రమే కాదు, కార్మిక వర్గ భవిష్యత్తు కోసం సాగిస్తున్న పోరాటమని స్పష్టం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకునే వరకు ప్రజా ఉద్యమాలు ఆగవని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రంజాన్ మాసంలో చేపట్టవలసిన ఏర్పాట్లపై నేడు సమావేశం

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్**

**జిల్లాలోని ముస్లిం మత పెద్దలు మస్జిద్ కమిటీ సదర్లు మైనారిటీ నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలి**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** రాబోయే పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా జిల్లాలో చేపట్టవలసిన ఏర్పాట్లపై చర్చించుటకు వీలుగా నేడు (జనవరి 24) శనివారం ఉదయం 10.30 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి మహమ్మద్ ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని ముస్లిం మత పెద్దలు మస్జిద్ కమిటీ సదర్లు ( ప్రెసిడెంటు / సెక్రటరీ ) మైనారిటీ నాయకులు తప్పనిసరిగా హాజరై రంజాన్ మాస ఏర్పాట్లపై సూచనలు అందించాలని ముజాహిద్ ఆ ప్రకటనలో కోరారు.

## బండి వెంకటేశ్వర్లుకు మాజీ ఎంపీ నామ పరామర్శ



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా చింతకాని మండలం తిరుమలాపురం గ్రామ వాసి మాజీ సర్పంచ్ బండి రామారావు తండ్రి బండి వెంకటేశ్వర్లు అనారోగ్య కారణంగా ఖమ్మం నగరంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి వెంకటేశ్వర్లును పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకొని వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. నామ వెంట బీఆర్ఎస్ మంకెన రమేష్ మోరంపూడి ప్రసాదరావు గొడ్డేటి మాధవరావు వాకదాని కోటేశ్వరరావు రేగళ్ల కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు





**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ,గౌరీ పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి. ఎన్ ఎస్ మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమారాణి, పూనం, వినోద, లావణ్య, మహాలక్ష్మి, ఫారియా, లక్ష్మీదేవి, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, కరుణ , మమత, శైలజ తదితరులు పాల్గొన్నారు

## బ్రిటిష్ పాలకులను ఎదిరించిన ధీరుడు

### ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



కాజీపేట్, అక్షిత ప్రతినిధి : భారత స్వతంత్ర సంగ్రామ యోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ నాయకులు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకొని సోమిడిలో బీజేపీ 62 డివిజన్ అధ్యక్షుడు మేకల శ్రావణ్ యాదవ్ ఆధ్వర్యంలో సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సంధర్భంగా శ్రావణ్ యాదవ్ మాట్లాడుతూ దేశ స్వతంత్ర సమరంలో నేతాజీ భారత సైనికులకు గెరిల్లా యుద్ధ విన్యాసాలు నేర్పించి బ్రిటిష్ పాలకులను ఎదిరించిన ధీరుడని కొనియాడారు. యువత సుభాష్ చంద్రబోస్ పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని భారతదేశాన్ని విశ్వగురువుగా నిలిపేందుకు కృషి చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుంచు ప్రశాంత్, గిరి తిరుపతి, సంతోష్, గోపాల్ , భరత్, ప్రభు కుమార్ యువజన సంఘు నాయకులు ఓంకార్, కరుణాకర్ రెడ్డి, పూర్ణచందర్, శ్రీనివాస్, రాహుల్ ,రాజు ,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్‌ను కమిషనరేట్ పరిధి నుండి

# బహిష్కరించిన సిపి



వరంగల్, అక్షిత బ్యూరో: వరంగల్ పోలీస్ కమిషనరేట్ శాంతి భద్రతల పరిరక్షణ పరిరక్షణలో మిల్స్ కాలనీకి చెందిన రౌడీషీటర్ వంచనగిరి సురేష్ ఏ కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ నుండి బహిష్కరణ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజా శాంతి, భద్రతలకు భంగం కలిగిస్తున్న రౌడీషీటర్ వంచనగిరి సురేష్ ఏ కోతి సురేష్ (వయస్సు 31 సంవత్సరాలు) పై హైదరాబాద్ సిటీ పోలీస్ చట్టం, 1348 ఫస్లి (వరంగల్ మెట్రోపాలిటన్ ఏరియా పోలీస్ చట్టం, 2015) లోని సెక్షన్ 26(1) ప్రకారం ఆరు నెలలు బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. ఈ ఉత్తర్వుల జారీ అనంతరం మిల్స్ కాలని ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్. ఐ మిథున్ నిందితుడు కోతి సురేష్ ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ సరిహద్దులో సీపీ జారీచేసిన ఉత్తర్వులను అందజేశారు.

మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌కు చెందిన వంచనగిరి సురేష్ రౌడీషీటర్‌గా గుర్తించబడిన వ్యక్తి కాగా, అతనిపై గతంలో పలు తీవ్రమైన నేర కేసులు నమోదై ఉన్నాయి. ఆయా కేసులు ప్రజలలో భయాందోళనలను సృష్టిస్తూ, శాంతియుత జీవన విధానానికి ఆటంకం కలిగించినట్లు పోలీసు రికార్డులు వెల్లడిస్తున్నాయి. ఇతని అక్రమ కార్యకలాపాల కారణంగా ప్రజలు ఫిర్యాదులు చేయడానికి కూడా భయపడుతున్న పరిస్థితి నెలకొంది.

ఈ నేపథ్యంలో, అతనికి కారణాలు చూపించాలని నోటీసు జారీ చేయగా, సంబంధిత అధికారుల ఎదుట హాజరుకాలేదు. ఎలాంటి వ్రాతపూర్వక వివరణ ఇవ్వకపోవడంతో, అతని వైఖరి ప్రజా శాంతికి ముప్పుగా మారిందని నిర్ధారణకు వచ్చారు.

అందువల్ల, ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని, వంచనగిరి సురేష్‌ను వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధి నుంచి ఆరు (6) నెలల కాలానికి వెంటనే బయటకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయి. కోర్టు హాజరు కోసం మాత్రమే ముందస్తు అనుమతితో కమిషనరేట్ పరిధిలోకి ప్రవేశించేందుకు అనుమతి ఇవ్వబడుతుంది.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని, ప్రజలు భయభ్రాంతులకు లోనుకాకుండా నేరాలపై సమాచారం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నాగార్జునసాగర్ ను సందర్శించిన సెక్షన్ ఆఫీసర్ల బృందం



నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి : అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం సందర్శించారు. ఢిల్లీకి చెందిన ఇనిస్ట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా(గ్రూప్ 2) నియమితులై శిక్షణ పొందుతున్న వారు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వారం రోజులుగా శిక్షణ పొందుతున్నారు. వీరు భారత్ దర్శన్ లో భాగంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రేటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ ఆధ్వర్యంలో 70 మంది సెక్షన్ ఆఫీసర్లు నాగార్జునసాగర్ ను సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నాగార్జున కొండ చారిత్రక వివరాలు, బుద్ధవనం విశేషాలను వివరించారు. బుద్ధ వనములోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బౌద్ధం గురించి ఆచార్య నాగార్జున గురించి తెలియచేశారు. వీరితోపాటు సాగర్ సిఐ శ్రీను నాయక్, ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ల కోఆర్డినేటర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పోటీ



అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి: రానున్న మిర్యాలగూడ మున్సిపాలిటీ ఎన్నికల్లో జనసేన పార్టీ బరిలోకి దిగనున్నట్లు మిర్యాలగూడ నియోజకవర్గం పీఓసీ కోట్రా గోవర్ధన్ తెలిపారు. జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకుల సూచనలతో పాటు,ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్, జిల్లా కో-ఆర్డినేటర్ మేకల సతీష్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సరికొప్పుల నాగేశ్వరరావు మార్గదర్శకత్వంలో మిర్యాలగూడ మున్సిపాలిటీలోని అన్ని డివిజన్లలో జనసేన పార్టీ బలమైన అభ్యర్థులతో పోటీకి సిద్ధమవుతోంది అని తెలిపారు. గతంలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో జనసేన పార్టీ సాధించిన ఫలితాలు ప్రజల్లో పార్టీపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో కూడా ప్రజా సమస్యలను ప్రధాన అజెండాగా తీసుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో యువతకు,స్వతంత్రులకు,నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తూ,రిజర్వేషన్ల వారీగా వారి వార్డుల్లో జనసేన పార్టీ తరపున అభ్యర్థులను నిలబెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.పార్టీకి గానీ, నాయకులకు గానీ ఎలాంటి ఫీజులు చెల్లించకుండా పార్టీ గుర్తుతో పోటీ చేసే అవకాశం కల్పిస్తామని వెల్లడించారు.నేటి రాజకీయాల్లో ఇతర పార్టీలు బీ-ఫారాల పేరుతో,ప్రచార వ్యయాల పేరుతో లక్షల రూపాయలు ఖర్చు చేయించి అభ్యర్థులను అప్పులపాలు చేస్తున్నాయని విమర్శించారు. నిజాయితీ గల పరిపాలన విధానానికి నాంది పలుకుతూ,ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా సామాన్య ప్రజలపై దృష్టి సారించి పరిపాలనలో మార్పు తీసుకురావడమే జనసేన లక్ష్యమని తెలిపారు.సంప్రదించవలసిన ఫోన్ నంబర్: 9676071102

## పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం



మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోని వేములపల్లి మండలం కేంద్రం అంగన్వాడి కేంద్రం 2లో శుక్రవారం సిడిపిఓ ఆదేశానుసారం వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సిడిపిఓ ఎన్.చంద్రకళ, సర్పంచి పుట్టల సందీప్ కుమార్ మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు, నేర్పిస్తారని నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ, సర్పంచ్ పుట్టల సందీప్ కుమార్, ఉప సర్పంచ్ గుండెబోయిన మల్లయ్య, వార్డు మెంబర్ మాతంగి సుధీర్, మల్లికంటి నవీన రమేష్ , గ్రామస్తులు పుట్టల పౌలు ,దైద రాజు, పగడాల చందు, మాతంగి విజయ్ కుమార్, దైద జాన్సన్, సూపర్వైజర్ పరిమి రజిని, అంగన్వాడీ టీచర్స్ జయమ్మ, రజిత, శశికళ ఆయా రమాదేవి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు. దామచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలంలో చిరుమర్తి అంగన్వాడి సెంటర్ లో వసంత పంచమి సందర్భంగా పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ జె.నాగమణి, సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటాచారి, ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలను అంగన్వాడి కేంద్రానికి పంపించాలని పిల్లలకు ఆటపాటల ద్వారా అక్షరాలు, కథలు, పాటలు, నేర్పిస్తారని ఎల్కేజీ ,యూకేజీ, పాఠాలు చెబుతారని తల్లులకు అవగాహన కల్పించారు. ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి 1,116 రూపాయలు విరాళంగా అంగన్వాడి సెంటర్ కు ఇచ్చారు. నక్క లావణ్య పిల్లలకు పలకలు ఇచ్చారు కార్యక్రమంలో సూపర్వైజర్ నాగమణి, సర్పంచ్ కూరెళ్ళ నాగమణి, ఉప సర్పంచ్ నాతాల కరుణాకర్ రెడ్డి, వార్డ్ మెంబర్స్ సత్యనారాయణ, శివాని ,శ్రీకాంత్, లావణ్య, ఎస్కె శైరానా బేగం, కొండ ఎల్లమ్మ, నామ జానకమ్మ, అంగన్వాడి టీచర్స్ జ్యోతి, రుద్రమ్మ, వెంకటమ్మ, ఆయాలు ప్రేమలత, నిర్మల,ఆశలు, కోటమ్మ, సరిత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు

# 25న ఖమ్మంలో ఉమెన్ క్రికెట్ టోర్నమెంట్

### 8 రాష్ట్రాల నుంచి హాజరుకానున్న సీనియర్ మహిళ క్రికెటర్లు

### ఈనెల 25 న ఖమ్మంలో సీనియర్ ఉమెన్ టి 20 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను అలరించనున్న ఇందిరాగాంధీ ఐదవ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** జాతీయస్థాయి మహిళ క్రికెట్ పోటీల నిర్వహణ ఖమ్మం జిల్లాలో నిర్వహించుకోవడం తెలంగాణ సంప్రదాయంగా పరిడవిల్లుతోందని ఈనెల 25 న ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏడు రోజులపాటు జాతీయస్థాయి ఇందిరాగాంధీ 5వ సీనియర్ ఉమెన్ టి-20క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో సీనియర్ మహిళా క్రీడా మణులు 08 రాష్ట్రాల నుంచి హాజరు కాబోతున్నారని ఐఎన్టీయూసి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్తా సీతారాములు ప్రముఖ టోర్నమెంట్ నిర్వాహకులు మహమ్మద్ మతిన్ ఆల్ ఇండియా ఉమెన్ టి 20 క్రికెట్ అసోసియేషన్ (ఏడబ్ల్యు టిసిఏ ) డైరెక్టర్ సందీప్ ఆర్య లు అన్నారు.

శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం క్రికెట్ నెట్ మైదాన ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ కోసం ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ మైదానం ఇప్పటికే ముస్తాబు అయిందని వారన్నారు.ఇప్పటికే క్రీడా పోటీల నిర్వహణ కోసం పలువురు దాతలు ముందుకు రావడం శుభ సూచికం అని వారికి త తరపున పేరు పేరున ధన్యవాదాలు తెలుపుతున్నామని చెప్పారు.ఖమ్మం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ లో భాగంగా వీక్షకుల కోసం డిఎన్బి న్యూస్ ఆధ్వర్యంలో నాలుగు కెమెరాలతో ప్రత్యక్ష ప్రసారాలు ఉండబోతున్నాయన్నారు.

ఈ టోర్నమెంట్లో 8 రాష్ట్రాల నుంచి సీనియర్ మహిళ క్రీడామణులు పాల్గొన నున్నారని చెప్పారు.ఢిల్లీ ఉత్తర్ఖండ్ ఉత్తర ప్రదేశ్ మహారాష్ట్ర విదర్భ తమిళనాడు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ మహిళా క్రీడామణులు హాజరుకానున్నారన్నారు. అనంతరం డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం నగరం లో జాతీయ స్థాయి మహిళా క్రికెట్ టోర్నమెంట్ జరగడం రాష్ట్ర నికి గర్వ కారణం అన్నారు మహిళా లు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాదించాలి అన్నారు.క్రికెట్ క్రీడా లో అపార అనుభవం కలిగిన మహమ్మద్ మతీన్ నేతృత్వంలో పలు జాతీయ అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో చాకచక్యంగా క్రీడా పోటీలను విజయ పదంలో నడిపి అపార అనుభవంతో ఈ క్రీడా పోటీలను మతీన్ జరుపనున్నారని పేర్కొన్నారు.మహిళా క్రికెట్ టోర్నమెంట్ నేపథ్యంలో మహిళ ఎంపైర్లతోనే క్రికెట్ క్రీడా పోటీల నిర్వహణ ఉండబోతుందన్నారు. మహిళా క్రికెట్ టోర్నమెంట్ ద్వారా ఖమ్మంలో క్రికెట్ క్రీడాభిమానులను ఇందిరాగాంధీ 5 వ సీనియర్ ఉమెన్ టి20 క్రికెట్ నేషనల్ ఛాంపియన్షిప్ ఆఫ్ ఇండియా 2026 టోర్నమెంట్ అలరించబోతుందన్నారు. అనంతరం టోర్నమెంట్ బ్రోచర్ ను వారు ఆవిష్కరించారు.

ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కో ఆప్షన్ సభ్యులు మాజీ ఉర్దూగర్ షాది ఖానా చైర్మన్ షేక్ మజీద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఫరీద్ ఖాద్రి సీనియర్ క్రీడాకారుడు ఖాజా ఇందిరా ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ సిరంశెట్టి వేణు మహిళా సీనియర్ క్రీడాకారిణి సుభద్ర పి శ్రీలక్ష్మి ఆర్గనైజర్లు వీరేందర్ సిద్దు నాగేశ్వరరావు అఫిషియల్ అంపైర్స్ నైనా ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జున స్కూల్లో ఘనంగా వసంత పంచమి వేడుకలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** నాగార్జున స్కూల్లో వసంత పంచమి సందర్భంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సరస్వతి దేవీ పూజా కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. నాగార్జున స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు నకిరేకంటి విద్యార్థిని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి విద్యాభ్యాసం ప్రారంభింప చేశారు. సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు అక్షరాభ్యాసం చేపించడానికి ఆసక్తి కనబరచారన్నారు. తల్లి తండ్రులు తమ పిల్లలకు ఇచ్చే ఆస్తి ఏదైనా ఉంది అంటె అది విద్య మాత్రమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రేఖ ఎన్ మరియు పాఠశాల సిబ్బంది సంధ్య అక్రమ్ స్వప్న విజయ్ శ్రీ లత వినిష మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆడ దూడల ఉత్పత్తితోనే పాడి పరిశ్రమ లాభసాటి

### మండల పశువైద్య అధికారి డాక్టర్ మమత

### అప్పలరావుపేటలో ఉచిత పశువైద్య శిబిరం





**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** పాడి రైతులు మేలుజాతి పశువుల పెంపకంపై దృష్టి సారించి, శాస్త్రీయ పద్ధతులు పాటించినప్పుడే పాడి పరిశ్రమ లాభసాటిగా మారుతుందని మండల పశువైద్య అధికారి డాక్టర్ మమత పేర్కొన్నారు. శుక్రవారం అప్పలరావుపేట గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం, మేలుజాతి దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ఉడుగుల అశోక్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ మమత మాట్లాడుతూ.. పాడి రైతులకు అధిక ఆదాయం చేకూరేలా ప్రస్తుతం కేవలం ఆడ దూడలే పుట్టే 'లింగ నిర్ధారిత వీర్యం' (సెక్స్ సార్టెడ్ సేమెన్) అందుబాటులో ఉందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం శిబిరానికి వచ్చిన 70 పశువులకు ఆమె వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఇందులో ఎదకు రాని 26 పశువులకు, గర్భకోశ వ్యాధులతో బాధపడుతున్న 5 పశువులకు ప్రత్యేక చికిత్స అందించారు. అలాగే 22 దూడలకు నట్టల నివారణ మందులు, క్యాల్షియం మిశ్రమాన్ని పంపిణీ చేశారు. 9 పశువులకు సాధారణ చికిత్సలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఏరియా గోపాలమిత్ర సూపర్వైజర్ కరిమిళ్ల రఘువీర్, గోపాలమిత్రులు బిక్షపతి, సమ్మయ్య, పశు మిత్రులు బి. చిన్ని, కె. శారద, వార్డు సభ్యులు మరియు గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

21++

--------

# ప్రభుత్వ కళాశాలలు మెరుగైన విద్యకు సోపానాలు

**కోదాడ అక్షిత ప్రతినిధి:** కె.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ విద్యార్థుల తల్లిదండ్రులతో అధ్యాపకుల సమావేశం ఈరోజు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి తెలుగు లెక్చరర్, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారి వేముల వెంకటేశ్వర్లు ప్రారంభ ఉపన్యాసం చేయగా, సభాధ్యక్షులుగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి మాట్లాడుతూ కళాశాల నివేదికను, విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోర్డు జాయింట్ సెక్రటరీ భీమ్ సింగ్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలోని విద్యను, వసతులను ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక వనరులను సద్వినియోగపరుచుకోవాలని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తుపై వారి విద్య విధానంపై తల్లిదండ్రులు అధ్యాపకుల మధ్య అవగాహన ఎప్పుడూ ఉండాలని , పురోగతి సాధించాలని అన్నారు. విద్యార్థులు సత్ప్రవర్తన కలిగి సెల్ ఫోనుకు దూరంగా ఉండాలని, మంచి విషయాలకు మాత్రమే దానిని ఉపయోగించాలని, ఇంటర్ బోర్డు, ప్రభుత్వం కలిసి ప్రతి కళాశాలకు అన్ని వసతులను సమకూర్చాయని



అన్నారు. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు, ప్రాక్టికల్ మెటీరియల్, సీసీ కెమెరాలు, పాఠాల బోధనకు టీవీ ప్యానెల్స్, గేమ్స్ మెటీరియల్స్, భవనాల మరమ్మతులకు, ఎలక్ట్రికల్ పనులకు, నీటి వసతులకు కలిపి 20 లక్షలకు పైగా నిధులు ఇచ్చామని ఆయన అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసే దిశగా ఆలోచిస్తున్నామని ఆయన అన్నారు. అధ్యాపకులు తరగతి గదిలో విద్యార్థుల ప్రవర్తనను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, విద్యార్థులకు మంచి అలవాటులను నేర్పించాలని, అలాగే తల్లిదండ్రులు కూడా కళాశాలకు తరచుగా వస్తూ పాఠాల బోధన విధానాన్ని పరిశీలించాలని అన్నారు. కళాశాల, విద్యార్థి ఇల్లు రెండు ఒకే దిశలో పనిచేసినప్పుడే విద్యార్థి మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఉద్యోగాలు పొందినటు వంటి కె. ఆర్.ఆర్. కళాశాల పూర్వ విద్యార్థులను ఆహ్వానించి భీమ్ సింగ్ చేతుల మీదుగా వారిని సత్కరించడం జరిగింది. బోటనీ లెక్చరర్ యం.జానయ్య, ఫిజికల్ డైరెక్టర్ బి.శైలజ, ఏ.ఎన్.ఎం. కె.గాయత్రీలు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి ప్రభుత్వ ఉద్యోగాలు పొందామని ,ఇక్కడ అన్ని వసతులు ఉండటం వలన మేము జీవితంలో స్థిరపడ్డామని, ఈ ప్రభుత్వ కళాశాలలను ఎప్పటికీ మర్చిపోలేనమని, కళాశాలకు రుణపడి ఉంటామని వారు అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అలాగే విద్యార్థినులు వేసిన రంగవల్లులు కళాశాలకు మరింత సౌందర్యాన్ని తీసుకువచ్చాయి. ఈ కార్యక్రమంలో వార్డెన్లు మమత, పద్మ, బాలకృష్ణలతో పాటుగా కళాశాల సిబ్బంది వి. బలభీమరావు, ఆర్.రమేష్,పి. రాజేష్,ఎం. రత్నకుమారి, బి. రమేష్ బాబు,జి. వెంకన్న, కె. రామరాజు, జి. రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, పి. తిరుమల, ఎస్. గోపికృష్ణ, ఈ. నరసింహారెడ్డి, ఎస్.కె ముస్తఫా, జె.తిరుపతయ్య,, ఎస్. కే.ఆరీఫ్, కె. శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, టి. మమత, డి.ఎస్.రావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** భారత స్వాతంత్ర్య పోరాటంలో అజేయ ధైర్యానికి, త్యాగానికి ప్రతీకగా నిలిచిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని రామన్నపేట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్‌లో గల నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దిన్ మాట్లాడుతూ? బ్రిటిష్ పాలనను అహింసతో కాకుండా సాయుధ పోరాటంతో ఎదుర్కోవాలన్న ఆలోచనతో ముందుకు సాగిన విప్లవ నాయకుడు సుభాష్ చంద్రబోస్ అని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన నేతాజీ జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గం నేటికీ ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరికే సత్యనారాయణతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు వనం చంద్రశేఖర్, సాల్వేరు అశోక్, బొడ్డు సాలయ్యా, బొడ్డు శంకరయ్య, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్, మన్సూర్ అలీ, నాసర్, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, కేశవదాసు ఉదయ్, మేడి శంకరయ్య, ఇనయతుల్ల బేగ్, మహమ్మద్ రిజ్వాన్ పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు మోటె మహేష్, కొమ్ము రామస్వామి, గొరిగె శేఖర్ తదితరులు హాజరయ్యారు.

## త్యాగ ఫలాలు అందేవరకు పోరాడుతాం

### తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య

### తెలంగాణ ఉద్యమకారుడు తునికిపాటి చారికి సన్మానం



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఎన్నో త్యాగాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే ఆ ఫలాలు ఉద్యమకారుల కుటుంబాలకు అందలేదని అవి అందేవరకు విశ్రమించమని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తునికిపాటి చారికి తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. నేలకొండపల్లి మండల పరిధిలోని అరెగూడెంలో తునికిపాటి చారి ఇంట్లో జరిగిన శు భకార్యానికి పలువురు ఉద్యమకారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో అరెగూడెం వార్డు మెంబర్ గా ఎన్నికైనందుకు తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక తరుపున సన్మానం చేశామని రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్య తెలిపారు. ఒక ఉద్యమకారుడు తలుచుకుంటే ఏమైనా చేయగలడని ఉద్యమకారుల ఆశయాలను సాదించేందుకు మరో పోరాటానికి సిద్ధం కావాలని సోమయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంపాని అంజయ్య కుక్క సత్యం ఉల్లోజు వెంకన్న బొలికొండ పాపయ్య కుర్రి ముత్తయ్య ఎల్ రామస్వామి గుమ్మ సీతమ్మ మేర నాగయ్య మీగడ రామారావు కాలింగ్ గురవయ్య భువనగిరి నరసింహారావు మందడి వెంకటేశ్వర్లు పందిటి వెంకటేశ్వర్లు కలకోట అరుణ వడ్డేబోయిన వెంకటేశ్వర్లు జగన్ బిక్షమా చారి తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో పనిచేసి జాతర సక్సెస్ చేద్దాం

### వరంగల్ సిపి




**వరంగల్, అక్షిత బ్యూరో:** మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కాబోయే మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీస్, ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశాన్ని శుక్రవారం వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో ముందుగా గత జాతర సందర్బంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన ప్రాంతాలు, కారణాలతో పాటు, పోలీస్ మరియు ఆర్టీసీ సంయుక్తం తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మేడారం జాతర ఆర్టీసీ శాఖ చేసిన ఏర్పాట్లపై ఆర్టీసీ రీజినల్ మేనేజర్, విజయ భాను పోలీస్ కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మేడారం తరలి వస్తున్న భక్తుల రద్దీని గమనిస్తూ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు




తీసుకోవాల్సి వుంటుందని, మేడారంకు వెళ్లే మార్గంలో బస్ నిలిపి వేసి ప్రయాణికులకు టికెట్లు జారీ చేయద్దని, గతంలో సమస్యలు సృష్టించిన డ్రైవర్ల విధుల్లోకి తీసుకోవద్దు, డ్రైవర్లకు తప్పనిసరిగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలి.ఒక వేళ బస్ బ్రేక్ డౌన్ అయితే రోడ్డుపై నిలిచిన పోయిన బస్ ను తక్షణమే మరమ్మత్తు చేసే విధంగా టెక్నీషియన్లను అందుబాటులో వుందే విధంగా క్యాంప్ లను ఏర్పాటు చేయాలని, బస్సులను రోడ్ల ఇరువైపులా నిలిపివేయవద్దని, బస్టాండ్ నుండి బయలుదేరే బస్సులు ఎక్కడ అగకుండా మేడారం బస్టాండ్ లో మాత్రమే బస్ ఆగుతుందని, కావును భక్తులు కాలకృత్యాలు తీర్చుకొని, తినుబండారాలు తమ తెచ్చుకోవాలని బస్టాండ్ లో అధికారులు విస్తృతం ప్రచారం చేయాలని సీపీ ఆర్టీసీ అధికారులకు వివరించగా, హన్మకొండ బాల సముద్రం నుండి జాతరకు వెళ్లే బస్సులకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని. అదే విధంగా నగరంలో ఏదైనా ట్రాఫిక్ అంతరాయం కలిగితే జాతరకు వెళ్లే బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల నుండి తరలించేందుకు తగు ఏర్పాట్లు చేసుకోవసింది గా పోలీస్ కమిషనర్ ట్రాఫిక్ అధికారులకు సూచించారు.

ఈ సమావేశం లో డీసీపీలు అంకిత్ కుమార్, దార కవిత, ఆర్టీసీ , ట్రాఫిక్ అడిషనల్ డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు సత్యనారాయణ, జితేందర్ రెడ్డి, జానీ నర్సింహులు, ఆర్టీసీ డిప్యూటీ ఆర్. యం లు భాను కిరణ్, మహేష్, డిపో మేనేజర్లు రవి చందర్, అర్పిత,ధర్మాసింగ్, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతా రెడ్డి, వెంకన్న, సుజాత ఇతర పోలీస్, ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# "అరైవ్ అలైవ్" నినాదం మారుమ్రోగాలి

### మహబూబ్‌నగర్‌లో రోడ్డు భద్రత బైక్ ర్యాలీ

### హెల్మెట్ వాడకం ద్వారా ప్రాణ రక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి విచ్చేసి జెండా





ఊపి ర్యాలీని ప్రారంభించారు.

ఈ బైక్ ర్యాలీ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నుండి ప్రారంభమై క్లాక్ టవర్, అశోక టాకీస్ చౌరస్తా, ఆర్టీసీ బస్టాండ్, మెట్టుగడ్డ యూ-టర్న్ తీసుకొని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న పోలీసు సిబ్బంది అందరూ తమ తమ ద్విచక్ర వాహనాలతో హెల్మెట్లు ధరించి పట్టణంలోని ప్రధాన కూడళ్ల గుండా ప్రయాణిస్తూ ప్రజలకు రోడ్డు భద్రత ప్రాముఖ్యతను తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ, హెల్మెట్ వాడకం ప్రాణాలను కాపాడే ముఖ్యమైన రక్షణ కవచమని తెలిపారు. "అరైవ్ అలైవ్" లక్ష్యాన్ని సాధించాలంటే ప్రతి ద్విచక్ర వాహనదారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అలాగే సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించి సురక్షితంగా గమ్యస్థానానికి చేరుకోవచ్చని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ బైక్ ర్యాలీ ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై మరింత అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

# ఆగదు కాలం.. ఆపకు పయనం

### ఉన్న సమయాన్ని వినియోగించుకోవాలి
### నేటి లక్ష్యం రేపటి మీ జీవితం



**వలిగొండ/అక్షిత న్యూస్:** ఓ అడుగు ముందుకు పడిందంటే.. దాన్ని వెనక్కి తీసుకోవచ్చు. సమయం అలా కాదు. గడిచిన కాలం వెనక్కి రాదు. వచ్చే రెండు నెలల్లో ఇంటర్ తర్వాత పది, డిగ్రీ తదితర పరీక్షలు జరగనున్నాయి. ఉద్యోగాలకు సంబంధించిన పోటీ పరీక్షలకు సైతం ప్రకటనలు వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో విలువైన సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలనే దానిపై అక్షిత ప్రత్యేక కథనం.

డబ్బుకన్నా మిన్న గడిచిన రోజు రద్దు చేసిన చెక్కు లాంటిది. చేతిలో ఉన్న డబ్బును ఎలా సద్వినియోగం చేస్తామో అలాగే సమయాన్ని వినియోగించుకోవాలి. ప్రధానంగా చదువు, నిద్రకు సమయాన్ని కేటాయించుకోవాలి. సమయానికి విలువ ఇవ్వాలి. అప్పుడే విజయతీరాలకు చేరుస్తుంది.

**కబుర్లతో కాలక్షేపం..**

కళాశాలకు వెళ్లే విద్యార్థులు పాఠ్యాంశాలంటే బోరు అంటూ తరగతి గదుల నుంచి బయటకు వచ్చేస్తున్నారు. బేకరీ, చరవాణులతో సమయం గడుపుతున్నారు. కబుర్లకు గుడ్బై చెబితేనే బంగారు జీవితం సొంతమవుతుంది.



**చరవాణి అవసరం మేరకే వాడండి**

వినియోగానికి తగిన సమయం కేటాయించి పరిమిత సమయం వరకు వాడండి. అదే పనిగా చాటింగ్ చేస్తే చదువుపై శ్రద్ధ తగ్గుతుందని గ్రహించండి. అంతర్జాలమంటే కేవలం వినోదం కోసం కాదు అమితమైన విజ్ఞానాన్ని కూడా పొందవచ్చని తెలుసుకోండి. ఏ రోజు పనులను అదే రోజు చేయండి. వాయిదా వేయొద్దు.చదువుతో పాటు నిద్రకు తగిన సమయం కేటాయించండి. ఆరోగ్య సూత్రాలు పాటించండి.ఖాళీ సమయాల్లో పుస్తకాలు చదవాలి. మేధస్సు పెంచుకోవడానికి ఎక్కువ సమయం కేటాయించాలే తప్ప సరదాలకు వృథా చేయకూడదు. మంచి మిత్రులతో స్నేహం చేస్తే విజ్ఞానం వస్తుంది.

**లక్ష్యం తెలుసుకోవాలి**

ప్రతి విద్యార్థికి ఏదో ఒక లక్ష్యం తప్పనిసరి. లేదంటే జీవితం అంధకారమవుతుంది. చాలా మంది పది, ఇంటర్ కు వచ్చే సరికి జీవిత లక్ష్యం ఏమిటి అని అడిగితే ఇంకా నిర్ణయించుకోలేదని చెబుతారు.మరికొందరు స్థాయికి మించి లక్ష్యం నిర్ణయించుకొని ఒత్తిడికి గురవుతుంటారు. అర్హత, ఆసక్తి అనుకూలత వంటి అంశాలను ఆధారంగా తీసుకొని లక్ష్యం ఏర్పరుచుకోవాలి. దీనిని సాధించాలంటే ప్రణాళిక అవసరం. అంటే కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

**ఎవరికైనా 24 గంటలే..(మాధవి జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు పులిగిల్ల)**

ఎవరికైనా రోజుకు ఇరవై నాలుగు గంటలు సమయమే ఉంటుంది. సమయానికి పేద, ధనిక లాంటివి ఉండదు. తరగతి గదుల్లో కొందరు విజేతలుగా ఉంటే మరికొందరు పరాజితులవుతున్నారు. చదువుపై దృష్టి పెట్టడం, ప్రణాళికాబద్ధంగా చదువుకోవటంలో ఉన్న వ్యత్యాసమే దానికి కారణం.



## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం విబిఎన్ ఫౌండేషన్

### కిడ్నీ వ్యాధిగ్రస్తుడు ఖాదీర్‌కు ఆర్థిక సహాయం అందించిన- నినన్ దాసరి



**నాగార్జునసాగర్, అక్షిత ప్రతినిధి :** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ మసీదు మౌలా సాబ్ కుమారుడు ఖాదీర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు కుటుంబ పోషణ భారమై ఇబ్బంది పడుతున్న విషయం పైలాన్ కాలనీకి చెందిన ఓబిసి నాయకులు జంగయ్య ద్వారా తెలుసుకుని ఖాదీర్ అమ్మగారైన నజీమా కు ఆర్థిక సహాయం అందించిన విబిఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ దాసరి నినన్. ఈ సందర్భంగా విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం అందించడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క నిర్మలా జానీ, మద్దాల భాను, జంగయ్య, నాగార్జున, జనార్ధన్, రాకం సైలేందర్ (చిట్టి) లు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో వైభవంగా వసంత పంచమి వేడుకలు

### చిన్నారులకు అక్షరాభ్యాస ఉత్సవం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** ఖమ్మం స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలు సాంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులకు అక్షరాభ్యాస ఉత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు. పండితులు చిన్నారులతో కలిసి సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు మంగళకరంగా నిర్వహించి అనంతరం చిన్నారులకు అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాస క్రతువును జరిపారు. చిన్నారులు తల్లిదండ్రులతో కలిసి ఈ వేడుకలో పాల్గొనడంతో పాఠశాల పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ చిన్నారులకు ప్రతి సంవత్సరం వసంత పంచమి వేడుకల సందర్భంగా అక్షరాభ్యాస ఉత్సవాన్ని తమ పాఠశాలలో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ పరిసర ప్రాంతాలకు చెందిన చిన్నారులు ఈ వేడుకల్లో పాల్గొని అక్షరాభ్యాసం నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ వసంత పంచమి రోజునే పాఠశాల నూతన సంవత్సర ప్రవేశాలను ప్రారంభించామని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలకు వెన్నుదన్నుగా నిలిచి సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు వరంగల్ మహిళకు ఆహ్వానం

### టీ స్టాల్ నిర్వహిస్తూ స్వయం ఉపాధితో ఎదిగిన శ్రీదేవికి వరించిన అరుదైన గౌరవం

**వరంగల్, అక్షిత బ్యూరో :** వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ .రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ప్రాంగణంలో క్యాంటీన్ నిర్వహిస్తున్న వరంగల్ మట్టెవాడకు చెందిన మొగిలి శ్రీదేవికి ఈ నెల 26 జనవరి లో న్యూఢిల్లీ లో జరిగే గణతంత్ర వేడుకలకు ఆహ్వానం అందించిన సందర్భంగా వీరిని ట్రస్ట్ చే ఘనంగా సన్మానించారు.

వ్యాపారంలో మహిళలు కూడా మేమున్నాము ముందుకు అని నిరూపించినటువంటి శ్రీదేవిని గణతంత్ర వేడుకలకు ఎంపిక చేయడమీ గర్వకారణంగా ఉన్నదని వీరిని ట్రస్ట్ తరపున శు భాకాంక్షలు తెలియజేస్తున్నామనీ.గతంలో వీరు ఎంజీఎం లో క్యాంటీన్ నిర్వహించిన కొన్ని కారణాలవల్ల అది వదిలి వేశారని తదనంతర



ప్రధానమంత్రి ముద్ర యోజన ద్వార నక్కలగుట్ట యుబిఐ శాఖలో రూపాయి వడ్డీతో రుణము పొంది వరంగల్ కలెక్టరేట్లో టీ స్టాల్ నడిపిస్తూ జీవనోపాధి వెళ్లదీస్తూ ఆదర్శంగా నిలిచారు.

దీనికిగాను ఖర్చులు కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భరించడం అనేది వారి బ్యాంకు వారి సేవలకు నిదర్శనం అభినందించవలసిన విషయమణి ఇటువంటి ఇంకా ఎన్నో ప్రోత్సాహక కార్యక్రమం చేయాలని సందర్భంగా బ్యాంకు వారికి మనవి చేస్తున్నామణి దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు రావాలన్నారు.

ఈ కార్యక్రమంలో మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ తో పాటు ఆర్గనైజర్ శ్రవణ్ , సభ్యులు శైలజ, ఆడెపు రవివర్మ, డోలి ఎల్లయ్య, లోక్సత్తా నగర కార్యదర్శి ఇనుముల రమేష్, కట్టమల్లు, హరీష్ మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి వాకిటి శ్రీహరి



దేవరకద్ర ,అక్షిత న్యూస్: అక్షిత దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆత్మకూర్ మున్సిపల్ కేంద్రంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శుక్రవారం నాడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు నిష్పక్షపాతంగా పనిచేసినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. వాస్తవాలను ప్రజలకు అందేలా చూడాలని పేర్కొన్నాడు. ప్రజల పక్షాన నిలబడి మరింత ప్రజాదరణ పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు అక్షిత దేవరకద్ర రిపోర్టర్స్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## నర్సింగ్ విద్యార్థినికి చేయూత



ఖమ్మం/అక్షిత బ్యూరో : నిరుపేద విద్యార్థిని ఉన్నతవిద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా నిలిచింది.భారత స్వాతంత్రోద్యమ కాలంలో యువతకు స్ఫూర్తిగానిలిచిన నేతాజీ సుభాష్చంద్రబోస్ జయంతి సందర్భముగా నిరుపేద విద్యార్థిని ఉన్నత విద్యకు అండగా నిలిచిన పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకులను అభినందించారు. వైరా మండలం అష్ణగుర్తికి చెందిన కొమ్మోజిఏసోబు బాలకుమారి దంపతుల కుమార్తె అయిన కవిత నర్సింగ్ చదువుకు చేయూతకై అభ్యర్థించగా పరిశసీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అండగానిలిచింది. ఖమ్మం నగరానికి చెందిన మచ్చా కోటేశ్వరమ్మ ఆర్థిక సహకారంతో కృషిభవన్లో జరిగిన కార్యక్రమంలో ఇరవైవేల రూపాయల చెక్కు ను ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య దాత కోటేశ్వరమ్మ అందించారు. ఈకార్యక్రమంలో ఎస్టిపిఏటి జిల్లా నాయకులు రాయలరవికుమార్ కనపర్తి నాగప్రసాద్ విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సిహెచ్ విజయలక్ష్మి మద్దినేని ప్రసాదరావు బాలకుమారి పాల్గొన్నారు.

## వసంత పంచమి వేడుకలు



ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్: మండల కేంద్రం సరస్వతి విద్యాలయంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు నిర్వహించారు,వసంత పంచమి సందర్భంగా సరస్వతి విద్యాలయంలో కార్తీక్ శర్మ చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించడం జరిగింది.వసంత పంచమి విశిష్టతను సరస్వతి దేవి గొప్పతనాన్ని విద్యార్థులకు తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య,వైస్ ప్రిన్సిపాల్ కే ఐలయ్య,ఉపాధ్యాయులు చెరుకు విష్ణు,సుధాకర్, యాసిన్,లలిత తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా పీఎం సంసద్ క్రీడోత్సవాలు..



ఆత్మకూర్(ఎం)అక్షిత న్యూస్: మండల కేంద్రంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవంలో భాగంగా ఆలేరు నియోజకవర్గం స్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు ఆత్మకూర్ లో ఘనంగా ప్రారంభించబడ్డాయి,విశిష్ట అతిథిగా విచ్చేసిన కే లక్ష్మణ్ రాజ్యసభ సభ్యుడు,ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ..ఆరోగ్యవంతమైన జీవనశైలిలో క్రీడలు ఒక భాగం అని క్రీడలు శారీరక ఆరోగ్యాన్ని మానసిక ధైర్యాన్ని పెంపొందిస్తాయని,ఈ ఆధునిక కాలంలో విద్య ఎంత అవసరమో క్రీడలు కూడా అంతే అవసరమని గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్,కాసం వెంకటేశ్వర్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు,పడాల శ్రీనివాస్,ఉట్కూరి అశోక్ జిల్లా అధ్యక్షుడు,బిజెపి గొంగిడి మనోహర్ రెడ్డి,బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి, సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్,క్రీడల కన్వీనర్ గజరాజు కాశీనాద్,కో కన్వీనర్ బండారు సత్యనారాయణ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, బీసు చందర్ గౌడ్,ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు,కోరే బిక్షపతి,మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్,బిజెపి జిల్లా నాయకులు లోడి వెంకటయ్య,బొట్టు అబ్బయ్య తుమ్మల మురళీధర్ రెడ్డి, బొబ్బల ఇంద్రారెడ్డి,దయ్యాల కుమారస్వామి,పైళ్ల ప్రసన్న ప్రశాంత్,రాగటి మచ్చగిరి, పరకాల రాంబాబు,బబ్బూరి శివలింగం,నేతాజీ మండలి అధ్యక్ష కార్యదర్శులు దొంతర బోయిన మురళీకృష్ణ, మహేందర్ రెడ్డి,పిఈటిలు ఉప్పలయ్య,హరిబాబు తదితరులు పాల్గొన్నారు,

## రెండవ రోజుకు చేరిన నేతన్నల నిరాహార దీక్ష




వలిగొండ/అక్షిత న్యూస్: వలిగొండ మండల కేంద్రం లో పద్మశాలి సంఘం, మార్కండేయ సంఘం ఆధ్వర్యంలో చేనేత రుణమాఫీ మరియు సమస్యలపై రిలే నిరాహార దీక్షలకు రెండో రోజు భారీ ఎత్తున వలిగొండ మండల వ్యాప్తంగా చేనేత కార్మికులు మరియు పద్మశాలీలు భారీ సంఖ్యలో తరలివచ్చి రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు ఈ నిరాహారదీక్షలకి రాష్ట్ర కార్మిక సంఘ అధ్యక్షులు వనం శాంతి కుమార్, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం నరసింహ, ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెల రామచంద్ర టీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి పల్సం రమేష్ ,అధ్యక్షులు అప్రోచ్ పార్టీ నాయకులు పబ్బు స్వామి పోలేపాక సత్యనారాయణ తదితరులు ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలియజేశారు.రెండవ రోజు జరిగిన రిలే నిరాహార దీక్షలో భాగంగా పద్మశాలి పట్టణ సంఘం గౌరవ అధ్యక్షుడు సాయి యాదగిరి , పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు , కార్మిక సంఘం అధ్యక్షులు జిల్లా నరేందర్ ,మార్కండేయ అసోసియేషన్ అధ్యక్షులు మిరియాల భాస్కర్ ,సిపిఎం పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, వలిగొండ పట్టణ చేనేత కార్మికులు దొంత శంకరయ్య,నామాల జగన్మోహన్ ,పెండే విగ్నేష్ , గుంటి రవీందర్ , గంజి బాల నరసింహ,జిల్లా నరహరి , ఐటి పాముల మీనయ్య, ఎలగందుల లెనిన్ , వంగరి రమేష్ ,మిర్యాల వెంకటేశం కూరపాటి భూమయ్య , చిందంసత్తయ్య,గంజి వెంకటేశం, పాపని రాజు, మేన ఆంజనేయులు, గర్దాస్ ఆంజనేయులు, గుంటి రమేష్, చిందం యాదగిరి, పారుపల్లి నరసింహ, రచ్చ వెంకటేశం, ఎక్కలాదేవి శ్రీనివాస్, బోడో కుమార్, కర్నాటి వెంకటేశం, ముదుదొడ్ల శేఖర్, రచ్చ సంతోష్, గంజి ఉపేందర్, పారుపల్లి వెంకటేశం, గంజి చంద్రయ్య, సుంకి విక్రమ్, మరియు వెలువర్తి మిశ్రమ చేనేత సహకార సంఘం చేనేత కార్మికులు వేముల భాస్కర్ నామాల ఉప్పలయ్య కొండ లక్ష్మయ్య ఎక్కలదీవి సిద్దయ్య రవ్వ శ్రీరంగం చిందం వెంకటేశం, మహేశ్వరం ఇస్తారి, మరియు చేనేత కార్మికులు ఈ రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు

## నేటి విద్యార్థులకు సెల్ఫ్ మోటివేషన్ ఎంతో అవసరం

### ప్రముఖ కాలమిస్టు ఆర్థిక నిపుణులు వంగ రాజేంద్ర ప్రసాద్





కోదాడ అక్షిత ప్రతినిధి: నేటి విద్యార్థులకు సెల్ఫ్ మోటివేషన్ ఎంతో అవసరమని ప్రముఖ ఆర్థిక నిపుణులు వంగ రాజేంద్రప్రసాద్ అన్నారు బుధవారం అమృత రామానుజరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థుల మనో వికాసం కొరకు మోటివేషనల్ క్లాస్ ఏర్పాటు చేశారు ముందుగా సరస్వతి మాత విగ్రహానికి పూలమాలలు సమర్పించి అదేవిధంగా నేతాజీ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించారు ఈ కార్యక్రమంలో ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ సర్టిఫైడ్ ట్రైనర్ శ్రీ వంగా రాజేంద్రప్రసాద్ విద్యార్థినిలనుద్దేశించి డబ్బును మేనేజ్ చేయడమెలా విషయమై ఉపన్యాసించారు.

కళాశాలలో అమృత రామానుజ రావు ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థిక నిపుణులచే విద్యార్థులకు మంచి మోటివేషన్ స్పీచ్ ఏర్పాటు చేసినందుకు కిట్స్ కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ చరవాణి ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ , ఆర్ట్ ట్రస్ట్ ఛైర్మన్ శేషప్రసాద్, ట్రస్ట్ సెక్రటరీ మంత్రిప్రగడ శ్రీధర్ రావు...సభ్యులు.కొండపల్లి గోపి...సీనియర్ పాత్రికేయులు కోట.ప్రసాద్ ..సీనియర్ రాజకీయ నాయకులు కొమరగిరి రంగారావు, సీనియర్ న్యాయవాది అక్కిరాజు యశ్వంత్, కళాశాలఅధ్యాపకులు,